నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

ఆదివారం 22 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 22, 2023
SANGAREDDY
పేజీలు : 12
PAGES




- మెదక్ రీజియన్ నుంచి వివిధ ప్రాంతాలకు 281 బస్సులు
- దూర ప్రాంతాలకు 47 బస్సులు
- ప్రయాణికులకు లక్కీ డ్రా, బహుమతులు ప్రదానం
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన సర్కారు
- సంతోషంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు

ఐదు రోజుల పాటు నడవనున్న ప్రత్యేక బస్సులు

# ఆర్టీసీ.. దసరా బొనాంజా

**వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు దసరా పండుగకు** సొంతూళ్లకు వెళ్తుంటారు. వారికోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఉమ్మడి మెదక్ రీజియన్ నుంచి 281 బస్సులను నడిపేందుకు సిద్ధమైంది. ఇందులో 281 బస్సులను హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు, మరో 47 బస్సులను ఆంధ్రాలోని పలు ముఖ్యమైన ప్రదేశాలకు నడిపించేందుకు ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో 8 ఆర్టీసీ డిపోల నుంచి ఈ బస్సులు సేవలందిస్తాయి. శనివారం నుంచి 23వ తేదీ వరకు, 28నుంచి 31వరకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి లక్కీడ్రా నిర్వహించి బహుమతులు అందజేస్తారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు సంతోషంగా, క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా ఆర్టీసీ కృషిచేస్తున్నది. ఇటీవల ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో ఉద్యోగులు సంతోషంగా విధులు నిర్వహిస్తున్నారు. - సంగారెడ్డి, అక్టోబర్ 21

మధ్యపేజీల్లో..



నారాయణఖేడ్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

# దీవించండి..సేవచేస్తా

- హ్యాట్రిక్ విజయంలో నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలి
- ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం
- గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి చేసే బాధ్యత నాది
- నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి
- నారాయణఖేడ్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

8

**నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే..**ఐదేండ్లు సేవకుడిలా పనిచేస్తానని నారాయణఖేడ్ బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈమేరకు ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు చేయాల్సిన పనులపై ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో రూపొందించాలన్నారు. నా గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలన్నారు. గెలిపించే బాధ్యత మీది...అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. - నారాయణఖేడ్, అక్టోబర్ 21



అమరుల స్తూపం వద్ద నివాళులర్పించిన ఎస్పీ రూపేశ్, పోలీస్ అధికారులు

# అమరులను స్మరించుకోవాలి

- పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం
- అమరుల కుటుంబాలకు అండగా పోలీస్ యంత్రాంగం
- సంగారెడ్డిలో ఘనంగా ఫ్లాగ్ డే
- నివాళులర్పించిన ఎస్పీ రూపేశ్, పోలీస్ అధికారులు

8

**విధి నిర్వహణలో అమరులైన** జవాన్లు, పోలీసులను స్మరించుకోవడం పోలీసు యంత్రాంగం ప్రథమ కర్తవ్యమని సంగారెడ్డి ఎస్పీ రూపేశ్ అన్నారు. శనివారం పోలీసు ఫ్లాగ్ డేను పురస్కరించుకుని జిల్లా పోలీస్ మైదానంలో ఉన్న అమరుల స్తూపం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతిఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (పోలీస్ ఫ్లాగ్‌డే)గా పాటిస్తున్నామన్నారు. అమరులను స్మరించడం మన కర్తవ్యమని, వారి త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అమరుల కుటుంబాలకు పోలీస్ యంత్రాంగం అండగా ఉంటుందన్నారు. - సంగారెడ్డి, అక్టోబర్ 21

- అందోల్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వట్‌పల్లి, రాయికోడ్ నాయకులు
- కాంగ్రెస్‌వి ఆరు గ్యారెంటీలు కావు..ఆరు అబద్ధాలని విమర్శ
- బీఆర్ఎస్‌లో అన్నివర్గాల ప్రాధాన్యం
- ఎమ్మెల్యేను కలిసి మద్దతు తెలిపిన వివిధ సంఘాల నాయకులు
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే క్రాంతికిరణ్

8



అందోల్ : బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే కాంత్రి కిరణ్

# కారెక్కుతున్న కాంగ్రెస్ నేతలు

**కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు** ఆరు అబద్ధాలేనని, కాంగ్రెస్ నాయకులు ఎన్ని గ్యారెంటీలు ప్రకటించినా తెలంగాణలో వారికి వారంటీ లేదని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ విమర్శించారు. శనివారం అందోల్‌లో వట్‌పల్లి, రాయికోడ్ మండలాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో అన్ని వర్గాలకూ సీఎం కేసీఆర్ ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. దానిని గుర్తించిన ఇతర పార్టీల నాయకులు పెద్దఎత్తున్న కారెక్కుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో ముచ్చటగా మూడోసారి గెలిచేది బీఆర్ఎస్ అని, సీఎం అయ్యేది కేసీఆర్ అన్నారు. అందోల్‌లో గెలుపు కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. - అందోల్, అక్టోబర్ 21